18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 07 అక్టోబర్ 2024 | పేజీలు 11

# కరెంటు కోతలు.. అలమటిస్తున్న మండల ప్రజలు

**వారం రోజులుగా రాత్రింబగళ్లు కోతలు**

**ఫోన్ కి స్పందించని విద్యుత్ అధికారులు**

**కరెంట్ పోల్ నీ ఎక్కే లైన్ మెన్లు కరువయ్యారు**




కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల వ్యాప్తంగా వేలాపాల లేకుండా కరెంటు పోవడంతో ప్రజల రాత్రిలు నిద్రలేని రాత్రులను గడుపుతున్నారు. గత వారం నుండి పగలే గాక రాత్రిపూట కూడా సమయపాలు లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నారు. ఈ కరెంటు కోతలు వల్ల కరెంటు మీదే ఆధారపడి జీవన్ సాగిస్తున్న టైలర్లు వెల్డర్లు వివిధ చేతి వృత్తిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా విద్యుత్ అధికారులు లేకపోవడం వలన లైన్మెన్ ఎవరు కూడా స్తంభాలు ఎక్కే పరిస్థితులు లేనందువలన సమస్యలు తీవ్రమవుతున్నాయి. కరెంటు లేక ఇళ్లల్లో చిన్న పిల్లలు కరెంటులతో ఫ్యాన్

మిగతా 2లో

## మాయల్ మధు చేతిలో
# అల్లావుద్దీన అద్భుతదీపం..
## క్లీనర్ టు కోటీశ్వరుడు..



- పొట్టకూటి కోసం పనిచేసిన వ్యక్తి ప్రార్థన మందిరాలు ఎలా నిర్మించాడు..
- డ్రైవర్ గా పనిచేసిన మధు పేద యువతలకు ఎలా పెళ్లిళ్లు చేయించాడు...
- రూమ్ బాయ్ గా పనిచేసిన ఈయన పేద విద్యార్థులను ఎలా చదివించాడు..
- ఇండిపెండెంట్ కార్పొరేటర్ గా గెలిపించారంటే.. ఓటర్లే ఎన్నికల ఖర్చు భరించారా..?
- మీడియా సమావేశంలోనూ ఎమ్మెల్యే పేరు వాడుకున్నారే..
- రియల్ దందాలో మోసాలే చేయలేదంటూ సెల్ఫ్ డబ్బా..
- సమాధానం చెప్పిన చెప్పకపోయినా "స్పందన" అందరికీ ఉంటుంది..
- సినిమా ఫక్కీలో పాట అయిపోయేలోపు కోటీశ్వరుడైన కిటుకేదో చెప్పండి మధు

అనంతపురం టౌన్, మేజర్ న్యూస్

మాయల్ మధు.. ఈ టైటిల్ ఈయనకు అచ్చం అతికినట్టుగా సరిపోతుందని అనడంలో సందేహమే లేదు. పైపెచ్చు నిన్నటి రోజున మీడియా సమావేశం పెట్టి మరి తన మాయల్ ఏమిటో తన నోటి ద్వారానే చెప్పి రుజువు చేసుకున్నారు. పాత్రికేయ సమావేశం ప్రారంభమైన వెంటనే తాను అనంత పేదలను ఆదుకునేందుకు అవతరించిన సేవా తత్పరుడిగా కలరింగ్ ఇచ్చాడు. ఆ తర్వాత తనపై వార్తలు రాసిన పాత్రికేయులను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించాడు. ఇక్కడితోనే సరిపెట్టి ఉంటే సరిపోయేదేమో..!!

04

# క్యాజువాలిటీలో టెక్నీషియనే వైద్యుడు..

- విధులు నిర్వహించేది సూపర్ స్పెషాలిటీలో
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య సేవలు అలసత్వంతో వైద్యం అందించాడు
- రోగులను పట్టించుకోని వైనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్



నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న క్యాజువాలిటీలో ఆదివారం రాత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డయాలసిస్ టెక్నీషియన్ గా సూపర్ స్పెషాలిటీలో పనిచేస్తున్న సాయి కిరణ్ అనే వ్యక్తి వైద్యం అందించాడు. విద్యుత్ నగర్ సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాల రెడ్డి హెూటల్ లో కుక్ గా పని చేసే వ్యక్తి హెూటల్ కు వచ్చిన మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నేపథ్యంలో అక్కడ ఉన్న స్థానికులు అతనికి దేహశుద్ధి చేశారు. వారు దేహశుద్ధి చేయడంతో అతను అపస్మారక స్థితిలోకి పడిపోయాడు. గమనించిన తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించి కళ్ళు తిరిగి పడిపోయాడని అసత్య వ్యవహారం నడిపి అతనికి చికిత్స అందించాలని తెలిపారు. దీంతో అక్కడి వైద్యులు సిబ్బంది పట్టించుకోకపోవడంతో అదే హెూటల్ లో పనిచేసే మేనేజర్ సాయి కిరణ్ (సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డయాలసిస్ టెక్నీషియన్) క్యాజువాలిటీలో వైద్యుడి అవతారం ఎత్తాడు. ఆసుపత్రిలో కనీస వైద్య సేవలు అందించకపోవడంతో ఈ సంఘటన

మిగతా 2లో



## పాతూరు అమ్మవారి శాలలో
# తోటోత్సవం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :

దేవి శరన్నవరాత్రులలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం పాతూరు అమ్మవారి శాలలో తోట ఉత్సవం నిర్వహించారు. అమ్మవారు వన విహారిణిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలు మహా మంగళ హారతి అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## అంజన్న ఆలయంలో
# ఇంచార్జ్ పాలన ఇంకెన్నాళ్ళు?

- గ్రూపు టెంపుల్ ఈవోగా ఉంటూ కసాపురం ఆలయంలో అడిషనల్ చార్జ్ ఏఈఓగా ఉన్న మల్లికార్జున
- ఇతర దేవాలయాల నుంచి బదిలీపై ఇద్దరూ ఏఈఓ లు వచ్చినా చార్జ్ తీసుకొని సెలవు పై ఒకరు చార్జ్ తీసుకోకుండా మరొకరు
- కొత్త ఏఈవోలు వస్తే అడిషనల్ చార్జిగా లేకుండా అవుతుందని రాకుండా చేస్తున్నట్లు ఆరోపణలు
- ప్రస్తుతం అడిషనల్ చార్జ్ ఏఈఓగా ఉన్న మల్లికార్జున పై అవినీతి ఆరోపణలు దండిగా
- ఈ ఆలయానికి రెగ్యులర్ అధికారులను వేస్తేనే అవినీతికి అడ్డుకట్టు లేదంటే అంతే సంగతులు

వివరాల్లోకి వెళితే..

**బదిలీపై వచ్చినా కూడా చార్జ్ తీసుకొని ఏఈవోలు :**

ప్రముఖ ప్రసిద్ధ క్షేత్రమైనటువంటి గుంతకల్ మండలంలోనే కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రస్తుతం ఇన్చార్జ్ పాలన నడుస్తుందని చెప్పవచ్చు. ఈ ఆలయంలో గత సంవత్సరం నుంచి గ్రూప్ టెంపుల్ కు ఈవో గా ఉన్నటువంటి మల్లికార్జున డిసీ క్యాడర్ గల ఈ ప్రముఖ క్షేత్రానికి అడిషనల్ చార్జ్ ఏఈఓగా ఉంటున్నాడు. ఇతను గత ప్రభుత్వంలో రాజకీయ అండదండలతో ఈ ఆలయానికి ఏఈఓ గా వచ్చాడు.

03




గ్రూపు టెంపుల్ కు ఈవో గా ఉంటూ డిసి క్యాడర్ గల ప్రముఖ ఆలయానికి అడిషనల్ చార్జ్ ఏఈఓ గా నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఉంటున్నారు. అంతేకాకుండా దేవాలయ కమీషనర్ నుంచి ఇద్దరు ఏఈఓ లను ఆలయానికి బదిలీ చేసిన వారు రాకుండా అడ్డుకట్టు వేస్తూ కమిషనర్ ఉత్తర్వులను గాలికి వదిలేస్తూ అవినీతికి తెర లేపుతున్నట్లు సమాచారం.

■ గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్

## అన్నపూర్ణాదేవి అలంకరణలో శారదా మాత..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో కొలువైన శారదా మాత దేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి అనంతరం ఆలయ రిత్వికులు భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## వేతనాలు చెల్లించేంత వరకు పోరాటం ఆగదు

### - సీఐటీయు గౌరవ అధ్యక్షులు జి ఓబులు



కూడేరు, మేజర్ న్యూస్ : బకాయి పడ్డ వేతనాలు చెల్లించే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ గౌరవ అధ్యక్షులు జి ఓబులు అన్నారు. ఆదివారం సత్యసాయి శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులు చేస్తున్న ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ శివశంకర్ రెడ్డి గత ఎనిమిది నెలలుగా. జీతాలు మరియు కోత విధించిన జీతాన్ని తిరిగి చెల్లించాలని మరియు క్యూ.సి.అండ్.క్యూ.ఏ కమిటీని రద్దు పరచాలని డిమాండ్ చేశారు. పండుగ పూట వెంటనే కార్మికులు కు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి, ట్రెజరర్ వన్నూరు స్వామి, జిల్లా సెక్రెటరీ రాము, మాజీ అధ్యక్షులు నాగరాజు, మాజీ సెక్రెటరీ ఎస్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై అధికారుల తీరు ఆశ్చర్యం..

- రేషన్ షాపులకు 200 నుంచి 400 కేజీల తేడాతో సరఫరా
- ఈ భారాన్ని ప్రజలపై మోపుతున్న రేషన్ డీలర్లు
- తీవ్రంగా ఖండించిన జనసేన పార్టీ నాయకులు కదిరి శ్రీకాంత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : సివిల్ సప్లై అధికారుల వ్యవహార తీరు ఆశ్చర్యకరంగా ఉందని జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పేదలకు అందిస్తున్న రేషన్ పంపిణీ విధా నంలో అవినీతిని తీవ్రంగా ఖండించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాల యంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై గోడౌన్ నుండి షాపులకు సరఫరా చేయు రేషన్ 200 నుంచి 400 కేజీల వరకు పంపిణీ చేయడం ఏంటి అని అధికారులను ప్రశ్నించారు. ఈ భారాన్ని లబ్ధిదారులపై మోపి పంపిణీ లో రేషన్ షాపుల్లో డీలర్లు రెండు, మూడు కేజీల తేడాతో పంపిణీ చేస్తున్నట్లు వాపోయారు.తూకాల తేడావిషయాన్ని స్వయాన రేషన్ డీలర్లే తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు.రేషన్ పంపిణీలో తూకాల అవకతవకల విషయాన్ని సంబంధిత సివిల్ సప్లై అధికారుల ని అడుగగా ఆయన సమాధానం నిర్లక్ష్యంగా వ్యవహరించారు అన్నారు.పేదలకు అందాల్సిన రేషన్ లో అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గతంలో చెప్పడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పాలన జరుగుతుందన్నారు. రేషన్ పంపిణీలో జరిగే అవినీతిని స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. అలాగే ఇసుక పాలసీ విధానాన్ని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం జరిగిన ఇసుక అక్రమ రవాణా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## కుంకుమ పువ్వు అలంకరణలో అమ్మవారు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారం కుంకుమపువ్వు అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం ఆలయ అధ్యక్షులు ఫణి రాజ్, బద్రి కిషోర్ జగన్నాథ్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

### పోయిన ఆదివారం బస్సులు తిరిగాయి...

# ఈ ఆదివారానికి నిలిచిపోయాయి

### కనేకల్ మాల్యం- ప్రజలకు తప్పని తిప్పలు

### శాశ్వత కాజువే నిర్మించాలని ప్రజలు వేడుకోలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ నుండి మాల్యం మీదుగా ఉరవకొండ కు పోయే ఆర్ అండ్ బి రోడ్డు కనేకల్ మాల్యం మధ్యలో గల వేదవతిహగిరి నీరు ప్రవహిస్తు ఉండడం వలన బస్సులు గత ఆరు నెలల నుండి ఉరుకొండ నుండి మాల్యం వరకే బస్సులు రాకపోకలు ఉండేవి పోయిన ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు పైపులు వేసి మట్టి తోలి రోడ్డుని యధావిధిగా చేసి ఆర్టీసీ బస్సులు ఆగిరి మీదుగా ప్రారంభించారు. పట్టుమని వారం రోజుల కూడా కాకుండానే శనివారం కురిసిన వర్షానికి వేదవతి హగిరి ప్రవహిస్తూ ఉండడం వలన మట్టి రోడ్డు కొట్టుకుపోయి యధావిధిగా బస్సులు ఈ రోడ్డుపై నడపడం లేదు. దీని వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే రోడ్డుకు దాదాపు 20 లక్షల రూపాయలు రెండు సార్లు పనిచేసిన ఫలితం శూన్యమైంది. ఇప్పటికైనా శాశ్వతంగా కనేకల్ మాల్యం మీదగా వేదావతి ఆగిరిపై శాశ్విత కాజువే నిర్మించాలని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సొమ్మును లక్షల రూపాయల్లో ఖర్చుపెట్టి తూతూ మంత్రంగా మట్టి తోలడం వలన వర్షం వచ్చిన ప్రతిసారి కొట్టుకుపోవడంతో ప్రజా సోము గంగ పాలవుతుంది. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాములోనైనా వేదవతి హగిరిపై శాశ్వత కాజువే నిర్మించి ఆర్టీసీ బస్సులు యధావిధిగా తిరిగే చేసి ప్రజలకు ఇబ్బంది పడకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### కరెంటు కోతలు..

## అలమటిస్తున్న మండల ప్రజలు

» మొదటి పేజీ తరువాయి



లేకపోవడంతో చిన్న పిల్లలు బాధలు పడుతున్నారు. కరెంటు నమ్ముకుని ఉన్న చిన్న వ్యాపారస్తులు వారి బాధలు ఇంకా చెప్పాల్సిన పనిలేదు. ఇదే విషయం శనివారం రాత్రి విద్యుత్ కార్యాలయం దగ్గర సుమారు 50మంది ప్రజలు నిరసన వ్యక్తపరిచారు ఆందోళన చేపట్టారు. ప్రజలు లైన్ మెన్ మరియు కరెంటు ఏఐని అడుగగా సరైన సమాధానం లేదు వినియోగదారులు ఎవరైనా ఫోన్ చేసిన సమాధానం లేదు ఫోను ఎత్తడం ఆరోపించారు. నెలకి కరెంట్ బిల్లు కరెక్టుగా కట్టలేకపోతే ఇంటి కనెక్షన్ కట్ చేస్తున్నారు. ఇలా కరెంటు కోతలు చీటికిమాటికి కరెంటు తీస్తే కట్ చేస్తే ఇంకా ఎలా అని ప్రజలు విద్యుత్తు విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఎంత అరిచిన ఎంత మొత్తుకున్న దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉన్నది అని ప్రజలు చెబుతున్నారు. ఏఈ కూడా విధులకు సరిగా హాజరు కావడం లేదని తనకు బుద్ధి కలిగినప్పుడు కనేకల్ కరెంట్ ఆఫీస్ కు వస్తుంటారు. పోతుంటారని ప్రజలు ముఖ్యంగా ఆరోపిస్తున్నారు. కరెంటు కోతలపై పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని కరెంటుగా సరిగా ఉండేటట్లు చూడాలని ప్రజలు కోరుచున్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ విజయ చౌడేశ్వరి దేవి



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్డులో శ్రీ విజయ చౌడేశ్వరి దేవాలయం నందు దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దసరా నవరాత్రుల్లోభాగంగా ఆదివారం నాలుగో రోజున శ్రీ విజయ చౌడేశ్వరి దేవి అమ్మవారు శ్రీలలితా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు . ఈ సందర్భంగా దసరా ఉత్సవ సమితి నాయకులు మాట్లాడుతూ సకల దేవీ స్వరూపాలకు లలితాదేవి మూల రూపం కాబట్టి ఏ అమ్మవారిని కొలిచినా లలితా సహస్రనామాలతో పూజిస్తారు అని, శ్రీచక్ర అధిష్ఠాన దేవతగా, పంచదశాక్షరీ మంత్రాధిదేవతగానూ ఆరాధిస్తారు అని అన్నారు. త్రిపుర త్రయంలో లలితది రెండో స్వరూపం. ఆమె కామేశ్వరుణ్ని పెళ్లి చేసుకున్నారని, లక్ష్మీ, సరస్వతి ఇరువైపులా ఉండి వింజామరలు వీస్తుండగా, శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా లలితా దేవి కొలువై ఉంటుంది అని తెలిపారు. చెరకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించి శివుడి వక్షస్థలంపై కూర్చుని భక్తులకు వరాలిస్తుందని, ఆమెను కొలిస్తే దారిద్ర్య దుఃఖాలను తొలగించి సకల ఐశ్వర్యాభీష్టాలను సిద్ధింపజేస్తుందని భక్తుల నమ్మకం అని అన్నారు .ఇచ్ఛ, జ్ఞాన, క్రియ శక్తులు కలిగిన లలిత దేవిని స్త్రీ శక్తికి ప్రతిరూపంగా చెబుతారు. ఈ లక్షణాలను పెంచుకుని నచ్చిన రంగంలో రాణించే అమ్మాయిలకు ఆమెను మార్గదర్శకంగానూ చూపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి కార్యకర్తలు ,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో కారు బోల్తా

### ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలం పరిధిలో ని జాతీయ రహ దారి 544 చోళసముద్రం గ్రామం వద్ద లేపాక్షి లో బ్రహ్మకుమారి సేవా సంస్థలు ఉన్న మహిళలు మడకశిర లో ఓ కార్యక్రమానికి వెళ్లి తిరిగి లేపాక్షి కి వస్తున్న కారు బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు లేపాక్షి గ్రామానికి చెందిన వ్యక్తి కారు లో ఏడు మంది వస్తుండగా చోళసముద్రం గ్రామం మలుపు వద్ద జాతీయ రోడ్డు నాసిరకంగా గుత్తే దారులు వేయడం తో ఎప్పుడు గుంతలు ఏర్పడుతూ వస్తుంది అక్కడ గతం లో కూడా రోడ్డు కుంగి పోవడం వాహనదారులు గమనించకుండ రావడం తో వాహనాలు కుదుపుకు గురై అదుపు చేయడం లో డ్రైవర్ లు ఇబ్బంది పడుచున్నారు. ఆదివారం కూడా అదేవిదంగా కుదుపు రావడం తో కారు బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న బిసల మానేపల్లి గ్రామానికి చెందిన సరస్వతమ్మ (57)బిలమత్తూరు మండలం లోని చాలగానిపల్లి గ్రామానికి చెందిన నారాయణ మ్మ (65)ఇద్దరి కి తీవ్రంగా గాయపడటం తో హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలిస్తు ఉండగా మార్గమధ్యం లో చనిపోయారు అని మిగతా ఐదు మంది సరస్వతి లేపాక్షి, ఆంజనప్ప లేపాక్షి, నారాయణ మ్మ, లక్ష్మీ దేవమ్మ బిసలమనేపల్లి గ్రామానికి చెందిన వారు రాజేశ్వరి నాగిరిగేరి గ్రామాలకు చెందిన వారికి తీవ్రగాయాలు తో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేస్తున్నారు అని ఏఎస్ఐ సర్ఫుద్దీన్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి గల కారణాలు దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## 3 అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్

యాడికి, మేజర్ న్యూస్ : మండలం గుండా ఆదివారం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ ఈరన్న తెలిపారు. ఎటువంటి రికార్డులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో వెంటనే ట్రాక్టర్ల డ్రైవర్లను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసుకుని ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు గ్రామం లీలావతి వృద్ధాశ్రమం నందు ఆదివారం ఆర్పీ ఓబుల్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని భార్య లలిత అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా లలిత వృద్ధులకు పండ్లు ఫలహారాలతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం వృద్ధుల వద్దాశ్రమం నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లలిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్యాజువాలిటీలో టెక్నీషియనే వైద్యుడు..

» మొదటి పేజీ తరువాయి



రాత్రి 8:30కు చోటుచేసుకుంది. అతని పూర్తిస్థాయిలో వైద్యుడిగా వ్యవహరిస్తూ అతనికి క్యాన్స, లిక్విడ్ లను ఎక్కించాడు. కనీస వైద్య సేవలు కరువవ్వడంతో ఇలాంటి అనధికారిక వైద్యులు తమ సొంత వైద్యాన్ని అందిస్తున్నా రంటూ తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తు న్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవ డంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొం ది. అత్యవసర వైద్య విభాగంలో వైద్య సేవలు గగనంగా మారాయి. ఉన్నతాధికారులు కనీస పర్యవేక్షణ లేదని తీవ్రంగా విమర్శిస్తున్నారు.



# టీటీడీ డైరీ ఆవిష్కరణలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మతో కలసి డైరీ ఆవిష్కరణ

### స్వామి వారి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** :ప్రతి ఏటా భక్తులు ఎంతో ప్రాముఖ్యతగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానంకి సంబంధించిన డైరీ ఆవిష్కరణలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 3వ రోజైన ఆదివారం ఉదయం స్వామి వారి సింహవాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ వాసుడు సింహవాహనంపై మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపులో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, టిటిడి ఈఓ శ్యామలా రావు, జేఈఓ వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం డైరీని ఆవిష్కరించారు. స్వామి వారి డైరీ ఆవిష్కరణలో పాల్గొనడం నా అదృష్టమని ఈ ఏడాది క్యాలండర్ చాలా అద్భుతంగా ఉందన్నారు.

## పెన్నహోబిలం క్షేత్రంలో సంతాన లక్ష్మి రూపంలో

# కొలువుదీరిన ఉద్బవలక్ష్మి అమ్మవారు



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగో రోజు ఆదివారం ఉద్భవలక్ష్మి అమ్మవారు భక్తులకు సంతాన లక్ష్మి అలంకారములో దర్శనమిచ్చారు. ఆలయ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆశ్వయుజ శుద్ధ చవతి వేకువ జామునే అమ్మవారి మూల మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి, సంతాన లక్ష్మి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం సంతాన లక్ష్మి అలంకారంలో కొలువుదీరిన ఉద్భవలక్ష్మి అమ్మవారినీ పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి అమ్మవారి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివ బాలయోగి ఆశ్రమంలో కామాక్షి దేవి అలంకరణలో అమ్మవారు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం శ్రీ శివ బాలయోగి ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారం అమ్మవారు కామాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతేశ్వరి, అనంతేశ్వరుల మూల విగ్రహాలకు భక్తుల స్వహస్తాలతో పంచామృతాభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, పంచ సూత్రాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన గావించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వినియోగించారు.



అనంతపురం కొత్తూరు అమ్మవారి శాలలో శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి, సరస్వతి దేవి లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి మాత.

● అనంతపురం విద్య మేజర్ న్యూస్

**బుక్కపట్నం మేజర్ న్యూస్** :

భగవాన్ సత్యసాయిబాబా నడియాడిన పుణ్యభూమి పుట్టపర్తికి ఆనుకుని ఉన్న బుక్కపట్నం చెరువు పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ . ప్రస్తుతం బుక్కపట్నం చెరువుకు హంద్రీనీవా జలాలు ప్రతి ఏటా వస్తుండడంతో చెరువులో నీరు పుష్కలంగా ఉంటోంది. పుట్టపర్తి జిల్లా కేంద్రం కావడం కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి మండలాలను కలిపేలా చెరువు ఉండడంతో బోటింగ్ ఏర్పాటు చేసేందుకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బోటింగ్ ఏర్పాటుతో బుక్కపట్నం చెరువు పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు తొలి అడుగు పడినట్లేనని స్థానికులు భావిస్తున్నారు. గత కొన్నేళ్లుగా పాలకులు పర్యాటకంగా చెరువును అభివృద్ధి చేస్తామని చెబుతున్న ప్రస్తుతం బోటింగ్ ఏర్పాటుతో ఆ కల సాకారం అయ్యేలా కనిపిస్తోంది.



### చెరువు సుందరీ కరణ పనులు చేపడితే బాగుంటుంది

అతి పెద్దదైన చెరువులో బోటింగ్ ఏర్పాటుతోపాటు సుందరీకరణ పనులు చేపడితే ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. చెరువులో నీరు పుష్కలంగా ఉండటంవల్ల వాణిజ్యపరంగా కూడా ఈ ప్రాంతం వృద్ధిలోకి వస్తుంది.

● కందుకూరి మారుతి ప్రసాద్, బుక్కపట్నం నివాసి

జిల్లాలో రెండవ అతిపెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువు పర్యాటకంగా అభివృద్ధి చెందితే ఈ ప్రాంతం మరింత బాగా అభివృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆ దిశగా వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుని చెరువు సుందరీ కరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బుక్కపట్నం చెరువులో బోటింగ్..

## పర్యాటక అభివృద్ధికి తొలి అడుగు



### సందర్శకులు తాకిడి పెరిగే అవకాశం ఉంది



పుట్టపర్తికి విచ్చేసే దేశ విదేశీ భక్తులతో పాటు జిల్లా నలు మూలల నుంచి బుక్కపట్నం చెరువు అందాలను తిలకించేందుకు సందర్శకులు తాకిడి పెరిగే అవకాశం ఉంది. పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. బోటింగ్ ఏర్పాటు వల్ల పర్యాటకంగా అభివృద్ధికి తొలి అడుగు పడినట్లేనని నేను భావిస్తున్నా....

● అంచె మురళీకృష్ణ
బుక్కపట్నం నివాసి

### త్వరలో బోటింగ్ ప్రారంభిస్తాం

బుక్కపట్నం చెరువులో త్వరలో బోటింగ్ ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలియజేశారు. సందర్శకులకు అనుగుణంగా బోటింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

● జ్యోతి కేశవ, నిర్వాహకుడు..

## మాయల్ మధు చేతిలో

# అల్లావుద్దీన్ అద్భుతదీపం

⏩ మొదటి పేజీ తరువాయి

ఔను మధు... రాయల్ లాంటి గుణమున్నవాడే అని తన గురించి ఏమీ తెలియని వారు అనుకునేవారేమో..! కానీ.. అతి తెలివి ఏదో చేసిందని పెద్దలు చెబుతారు. అలా నడిచింది వ్యవహారం.. కాదు కాదు పాత్రికేయ సమావేశంలో ఆయన ప్రసంగం. సమావేశంలో మధు ప్రసంగి స్తుండగా.. ఆయన వెనకాల నల్లగా ఉన్న ఓ వ్యక్తి చప్పట్లు కొడుతుంటే.. లో..లోన ఊగిపోయాడో..? ఉప్పొంగిపోయాడో..? తెలియదు కానీ.. సమావేశం చివరికి వచ్చేసరికే.. (తన ప్రస్థానం గురించి సారీ ఇంత పెద్ద పదం ఆయనకి సరిపోదు అనుకోండి..) తాను ఏ విధంగా ఈ స్థాయికి వచ్చాడో గొప్పగా చెప్పుకునే ప్రయత్నం చేసి ఇరుక్కుపోయినంత పని చేసుకున్నాడు.



**అదే.. కూటికోసం కోటి విద్యలు స్టోరీ ఏమిటో ఇప్పుడు ఆయన చెప్పిన మాటల్లోనే..** నేను డబ్బున్న వ్యక్తిని కాదు. కింది స్థాయి నుంచి వచ్చాను. తాను రూమ్ బాయ్ గా పని చేశాను.. డ్రైవర్ గా.. క్లీనర్‌గా పనిచేశాను. పత్రికా రంగం, రాజకీయ రంగం, సేవారంగంలో రాణిం చాను. తెలుగుదేశం పార్టీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే.. ఆయనను గెలిపించడంలో తన వంతు కృషి చేశాను. ఆజాద్ నగర్‌లో నా భార్యను ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపించుకున్నాను. అని ఫ్లోలో నోరు సరిగ్గా తిరగకపోయినా.. గుటక మింగకుండా.. గుక్క తిప్పకుండా.. తన విజయాల గురించి చెప్పుకొచ్చే ప్రయత్నం చేశారు. అదే సందర్భంలో.. తన రియల్ దందాలో అవినీతి అక్రమాలు అంటే తనకేదో తెలియదని.. కనీసం వెంచర్ వేసిన దాఖలాలు లేవన్నారు. డబల్ రిజిస్ట్రేషన్ చేయలేదని.. ఫోటోలు మార్చి ఫోర్జరీ అసలే చేయలేదని.. ఎవరికి కమీషన్ ఎగ్గొట్టలేదని.. అగ్రిమెంట్ రాసిన తర్వాత ఫ్లాట్ ఎగ్గొట్టలేదని.. నేను అసైన్డ్ ల్యాండ్ అమ్మింది లేదని.. కబ్జా అంటే తెలియదని బాగానే చెప్పారు.

### 'స్పందన' మధుకే కాదు అందరికీ ఉంటుంది..

పోలీస్ అధికారుల పేరు చెప్పి పాత్రికేయులను భయపెట్టాలని చూస్తే.. బూమ్ రాంగ్ అవుతుంది. స్పందనలో ఫిర్యాదు చేసే వెసులు బాటు మధుకే కాదు అందరికీ ఉంటుంది. అసలు మీరు ఇన్ని కోట్లను ఎలా సంపాదిం చారో..? మీ దగ్గర ఏమైనా.. అల్లావుద్దీన్ అద్భుతదీపం లాంటి అభూత కల్పన పరికరం ఏమైనా ఉందా..? లేకపోతే క్లీనర్ టు కోటీశ్వ రుడు.. ఎలా అయ్యారు..ఆ విష యం కూడా విచారణ జరిపితే తెలుస్తుంది. మీ అవినీతి మరకలు ఏమిటో.. నిగ్గు తేలుతుంది మాయల్ మధు.

**పొట్టకూటికోసం పనిచేసిన వ్యక్తి గుడులు, మసీదులు, చర్చిలు, జెండా మాను కట్టలు వంటి ప్రార్థన మందిరాలు ఎలా నిర్మించాడు..? ఎలా ఆర్థిక సహాయం చేశాడు..? డ్రైవర్ గా పనిచేసిన మధు పేద యువతులకు ఎలా పెళ్లిళ్లు చేయించాడు.. రూమ్ బాయ్ గా పనిచేసిన ఈయన పేద విద్యార్థులను ఎలా చదివించాడు.. ఇండిపెండెంట్ కార్పొరేటర్ గా గెలిపించారంటే ఓటర్లే ఎన్నికల ఖర్చు భరించారా.. క్లీనర్ గా జీవితాన్ని ప్రారంభించిన ఎవరికైనా ఈజ్ ఇట్ పాజిబుల్.. పాఠకులే నిజ నిజాలను నిర్దేశిస్తారు.**

### మరి పై చెప్పిన సేవా కార్యక్రమాలు ఎలా చేశారు.. పాత సినిమా హీరోలా పాట అయ్యేలోపు కోటీశ్వరుడు ఎలా అయ్యారు..?

సచీలతకు ప్యాంటు, షర్టు వేస్తే తానే అన్నట్టుగా మీడియా సమావేశంలో చెప్పుకొచ్చిన మధు. కిందిస్థాయి నుంచి ఆ మాటకొస్తే రూమ్ బాయ్ గా తన జీవితాన్ని ప్రారంభించిన ఈయన ఎలా.. ఈ కథనంలో పై చెప్పిన అన్ని సేవా కార్యక్రమాలు చేశారో.. అంతు పట్టడం లేదు. పాత సినిమా హీరోలా పాట అయిపోయే లోపు కోటీశ్వరుడు ఎలా అయ్యారో చెప్పనేలేదు. ఆ కిటికు ఏదో చెబితే అందరూ అదే ఫాలో అవుతారేమో..!

అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం లో వెలసిన శారద మాత ఆదివారం సాయంత్రం గరుడ వాహనంపై శ్రీ వైష్ణవి దేవి అలంకరణలో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

● అనంతపురం విద్య మేజర్ న్యూస్



## లలితా త్రిపురి సుందరీ దేవి అవతారంలో అమ్మవారు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాల్లో భాగంగా నల్లమాడలో కొండిగానిగుట్ట కింద వెలసిన అమ్మవారి దేవి నవరాత్రుల లో భాగంగా ఆదివారం దుర్గాదేవి లలిత త్రిపరి సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ ఉత్స వాలకు మైలే రామ చంద్ర కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవి నవరాత్రుల ఉత్సవా లలో భాగంగా అమ్మ వారిని అలంకరించి ప్రతినిత్యం వారి కుటుంబ సభ్యులు భక్తులు గ్రామస్తుల ఆధ్వర్యంలో పూజలు అందుకోవడం జరుగుతుంది. దీంతో అమ్మవారు కరుణా కటాక్షాలు కలుగుతా యని భక్తుల విశ్వాసం. అమ్మవారి దర్శన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్14 హ్యాండ్ బోల్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో అనంతపురం జూనియర్ కళాశాల యందు జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. వీరు గుంటూరు లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు పోటీలలో బ్రాహ్మణపల్లి కి చెందిన ఓం శ్రీ, పుట్టపర్తి ఫర్హాన్ ఎంపికయ్యారు, వీరి ఎంపిక పట్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం, పీ.డీ అజీమ్ భాష హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో సైతం ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.

## లలితా దేవి దివ్యాలంకరణలో కన్యకా పరమేశ్వరీ అమ్మవారు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దసరా పర్వదినాలలో భాగంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్స వాలలో ఆదివారం నాడు స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కన్యకా పరమేశ్వరి అమ్మ వారు లలితాదేవి దివ్య అలంకరణలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చిరుకు గద, విల్లు, పాశము, అంకుశము ధరించి సుగంధ పరిమళాలు వెదజల్లి పూలతో లలితా దేవి అలంకరణలో కొలువైన కన్యకా పరమేశ్వరీ అమ్మ వారికి ఉదయము నుండి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ముత్తయిదు వలు దీర్ఘ సుమంగళీగా, అఖండ సౌభాగ్యం పొందడా నికి సహస్ర, అష్టోత్తర నామాలతో కుంకు మార్చనలు చేశారు. ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో అమ్మ వారికి పూజలు నిర్వ హించి భక్తాదులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దారిద్ర దుఃఖాలను తొలగించాలంటూ భక్తులు అమ్మవారికి మొక్కుకున్నారు. వందలాదిమంది ఆర్య వైశ్యులు, పట్టణ వాసులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## ఎస్సీ కాలనీలో తీరిన తాగునీటి సమస్య



నల్లమాడ, మేజర్ న్యూస్:నల్లమాడ మేజర్ పంచాయతీ లోని ఎస్సీ కాలనీలో గత నాలుగైదు రోజు లుగా క్రితం తాగునీటి బోరుబావి మరమ్మతు లకు గురి కావడం జరిగింది. కాలిపోయి న మోటర్, స్టార్టర్లు మరమ్మతులు చేయించి కాలనీ వాసుల తాగునీటి సమస్య పరిష్కరించడం జరిగిందని సర్పంచ్ భారతి తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కరిం చడంతో కాలనీ వాసులు సర్పంచుకు, అధికారులకు కృత జ్ఞతలు తెలియ జేశారు.

## శింగనమలలో విషాదం..

### పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి రుషింగప్ప గారి శంకర్(27) అనే యువకుడు పిడుగు పాటుకు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలోకి వెళితే శింగనమల మండల కేంద్రం సమీపం లోని పెద్దకుంటలో ఆదివారం సాయంకాలం కురిసిన వర్షానికి పిడుగు పడడంతో శింగనమల గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రుషింగప్ప గారి శంకర్(27) మృతి చెంద డం జరిగింది.అతి సమీపంలో పిడుగు పడడంతో యువకుడు అక్కడికిఅక్కడే మృతి చెందడం జరిగింది.దీంతో శింగనమలలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.



# స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయం

## – వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా పట్టణంలో శ్రీ కంఠాపురం లోని వడ్డే ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజన్నప్ప, వడ్డెర సంగం అధ్యక్షులు రంగప్ప, ప్రసాద్ 9వ వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ లు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న సేవలు చిరస్మనీయం అని దేశ స్వాతంత్రం కోసం స్వేచ్ఛ కోసం రాయలసీమ రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ రెనాడు ప్రాంతంలో ఒక నిప్పురవ్వలాగా జన్మించి మహా ఉద్యమంలో కీలక పాత్రధారి స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డెర కుల బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్, వెంకటేష్, నాగరాజు, దుర్గ, నాని, మంజునాథ్, శివ, గోవిందా, గురుశంకర్, గంగాధర్, అమర్నాథ్, బాచి, ప్రెస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ దేవిగా కన్యకా పరమేశ్వరి అమ్మవారు



తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక కన్యకా పర మేశ్వరి దేవాలయం నందు దసరా శరన్నవ రాత్రులు పురస్కరిం చుకొని నాలుగో రోజు ఆదివారం కన్యకా పరమేశ్వరి అమ్మ వారిని అన్నపూర్ణాదేవి ప్రత్యేక అలంకరణ గావిం చారు. అన్నపూర్ణ దేవి రూపంలో కొలువైయున్న కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి పంచా మృత అభిషేకం, విశేష పూజలు ఆలయ అర్చకులు నిర్వహిం చారు. అనంతరం భక్తాదులకు అమ్మ వారి దర్శనం భాగ్యం కల్పించి వారికి ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని కన్యకా పరమేశ్వరాలయంలో ఆలయ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా తయారు చేసేమని అలాగే అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అన్నపూర్ణా దేవి అలంకరణలో ఉన్న కన్యకా పరమేశ్వర అమ్మవారిని దర్శ నానికి ఉదయం నుండి రాత్రి 9 గంటల వరకు మహిళలు కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి ఆశీర్వచనము తీసుకొని తమ మొక్కులు తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు భక్తాదులు, మహిళలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### – రూరల్ సీఐ రాజ్ కుమార్

మడకశిర, మేజర్ న్యూస్: నియోజక ప్రజలు ,మట్కా, జూదం,పేకాట,అక్రమ కర్ణాటక మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, వాటి కట్టడి కోసం ప్రజలు తమకు సహకరించాలని రూరల్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు.స్థానిక పట్టణం లోని పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,నియోజక వర్గ వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేస్తూ,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిపై కఠిన కేసులు నమోదు చేసి, వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. నియోజకవర్గం ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి, ప్రశాంత వాతావరణంలో జీవించాలని రూరల్ సీఐ రాజకుమార్ మీడియా ద్వారా ప్రజలను కోరారు.



## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

### – స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్న పట్టణ ప్రజలు



తాడిపత్రి మేజర్ న్యూస్ : బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనే యులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చారు. పట్టణంలో ప్రజలకు సభ్యత్వం నమోదు చేస్తూ మన దేశాన్ని ప్రపంచ దేశాల్లో నెంబర్ వన్ గా నిలపాలన్న లక్ష్యం తో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమిస్తున్నారని, గత 60 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ పాలనలో సాధించని ప్రగతిని ,బిజెపి కేవలం 11 సంవత్సరాల కాలంలోనే మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని అన్నారు. ముఖ్యంగా పేద,బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం శ్రీ నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. కావున జాతీయవాదాన్ని సిద్ధాంతంగా దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన 2024 సభ్యత్వ నమోదు (8800002024) మహా యజ్ఞంలో చేరి వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలియజేస్తూ పట్టణ ప్రజలకు బిజెపి సభ్యత్వం నమోదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మందాల శివ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల కంబగిరి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ముచ్చుకోట శివ పాల్గొన్నారు.

## జిల్లా సీనియర్ ఫుట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం..

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా సత్యసాయి జిల్లా సీనియర్ ఫుట్ బాల్ టీం క్యాంపు కోచింగ్ ను ప్రారంభిం చారు. జిల్లాలోని ఫుట్బాల్ ప్లేయర్లు ఈ శిక్షణ ను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు షాబుద్దీన్, హరి ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ రంగారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



# అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే కరాటే ఒక్కటే మార్గం

## – జింక పురుషోత్తం, జనార్ధన్, సీనియర్ కరాటే మాస్టర్ అక్బర్ అలీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే కరాటే ఒక్కటే మార్గము అని మాంగల్య సిల్క్స్ అధినేత జింకా పురుషోత్తం, ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ జనార్దన్ కదిరి సీనియర్ కరాటే మాస్టర్ అక్బర్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మల్టీ స్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు కరాటే మాస్టర్ ఇనాయత్ భాష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కరాటే క్రీడను నేర్చుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని, ముఖ్యంగా బాలికలు పట్టుదలతో, అకుంఠిత దీక్షతో నేర్చుకుంటే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. కరాటే నేర్చుకోవడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ఉంటుందని వారు తెలియజేశారు. కరాటే నేర్చుకున్న విద్యార్థులు అందరూ కూడా సమాజంలో సేవలు అందించాలని తెలిపారు. బెల్ట్ గ్రేడ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన వారు స్టేట్ నేషనల్ లెవెల్ లో మెడల్స్ సాధించి, మీ జీవితానికి ఉజ్వల భవిష్యత్తును ఎంచుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ



పిల్లలకు చదువుతోపాటు కరాటేను కూడా నేర్పించాల్సిన బాధ్యత, ఇప్పటి కాలంలో ఎంతో అవసరం ఉందని వారు గుర్తు చేశారు. అనంతరం ముఖ్య అతిథులు చేతులు మీదుగా ఎల్లో, ఆరెంజ్ గ్రీన్, బ్లూ, పర్పుల్ బ్రౌన్ బెల్ట్స్ తో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులతో పాటు కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా కూడా కరాటే క్రీడాకారులను అభినందన, శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్ గల మధుర మీనాక్షి దేవి అలంకరణ చౌడేశ్వరి దేవి ఆలయంలో నాలుగవ రోజు శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు విజయ్ కుమార్ నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించడం విశేషం. అనంతరం అమ్మవారు శ్రీ మధుర మీనాక్షి దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చారు. భక్తాదులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రంగం ఆది, కమిటీ సభ్యులు ఎం లక్ష్మి నరసింహులు, అన్నం మల్లీ, గజేంద్ర, పోలా నారాయణస్వామి, పెద్దకోట్ల శీన ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివాదాస్పద భూమిపై ఆర్డీవో విచారణ

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వివాదాస్పద భూమిని ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం విచారణ చేపట్టారు. అక్కమ్మ కొండ సమీపంలో భగీరథ సగర ఉప్పర సంక్షేమ సంఘం కులస్తులు కు సర్వే నెంబర్ 782–2లో గల 60 సెంట్లు భూమిని ఇతరుల నుంచి కొని అక్కడ కులానికి సంబంధించిన కళ్యాణ మండపభవనాన్ని ఏర్పాటు చేయడానికై రెండు నెలలుగా చదును చేశారు. అయితే ఆదివారం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ భూమి మాది అని అడ్డుకోవడం జరిగింది. దీనిపై కొందరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈ విషయంపై లా అండ్ ఆర్డర్ ఇష్యూ నేపథ్యంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ రాఘవన్ ఆధ్వర్యంలోని స్థానిక ఎస్సై రమేష్ బాబు, ఏఎస్ఐ మురళి సోమందేపల్లి పోలీసులు అక్కడే కాపలా కాశారు. సాయంత్రం రెవెన్యూ యంత్రాంగం సర్వేర్ ఆధ్వర్యంలో ఉప్పర కులస్తులకు ఉన్న డాక్యుమెంట్ మేరకు సర్వే కొలతలు చేపట్టామని భూమి వివాదాస్పదం కాకుండా డాక్యుమెంట్ మేరకు వారికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఏది ఏమైనా రికార్డుల ప్రకారం విచారణ చేసి వివాదాస్పదం లేకుండా చూస్తామని ఆర్డీవో విలేకరులకు తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి ఆధ్వర్యంలో ఉప్పర కులస్తులు భవన నిర్మాణ భూమి పూజ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రస్తుత నేపథ్యంలో భూమి పూజ నిలిపివేయడం జరుగుతుందని పూర్తి విచారణ అనంతరం అలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలియజేశారు.



## సిహెచ్ టెన్నిస్ అకాడమీలో ఓపెన్ టెన్నిస్ టోర్నీ...

### – విజేతలకు బహుమతులు అందజేసిన బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం, కడప,కర్నూల్, తిరుపతి నాలుగు జిల్లాల సిహెచ్ టెన్నిస్ అకాడమీలో జరుగుతున్న ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ కు ప్రత్యేక అతిథి డాక్టర్ అంజనీ కుమార్ ముఖ్యఅతిథిగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి పాల్గొని విజేతలకు మోమెంటోస్ మెడల్స్ ఇచ్చి క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. అండర్ 8 విన్నర్ నిధి రన్నర్ నిహాన్ ఆదిత్య అండర్ 10 విన్నర్ ఆదిత్య రన్నర్ గా నిధి అండర్ 12 విన్నర్ గా ధీరజ్ రన్నర్ గా ఆనం నిలిచారు. కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతపురం ద్వారక విల్లాస్ ఎదురుగా ఉన్న సిహెచ్ టెన్నిస్ అకాడమీ కోచ్ హరి కిషోర్ కు మరియు ప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బహుజన యువసేన జాతీయ అధ్యక్షులు శంకర్ కుళ్లాయప్ప జలంధర్ మేఘనాథ్ చౌడప్ప శశిధర్ పాల్గొన్న క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లను రద్దు చెయ్యాలి – ఏపీ రైతు సంఘం

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయకపోతే ఏపీ రైతు సంఘం అడ్డుకుంటుందని ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేమనారాయణ మహదేవులు ఆదివారం వారు ఓ ప్రకటన విడుదల చేస్తూ ప్రైవేటీకరణ విధానాలను అతివేగంగా అమలు పరుస్తున్న భాజపా దానితో అంట కాగుతున్న తెదేపా, ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ మీటర్లను బిగించడానికి తన అనుకూల మీడియా ద్వారా సుతిమెత్తగా ప్రచారం చేస్తోందన్నారు. ఈ విష ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అడ్డుకుంటుందని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా రైతుల మెడలకు ఉరితాళ్ళుగా మారే స్మార్ట్ మీటర్లను అమర్చాలని కుయుక్తులు పన్నుతోందన్నారు. ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోకపోతే రైతు వ్యతిరేకి ప్రభుత్వంగా మిగిలిపోతుందని ఏపీ రైతు సంఘం హెచ్చరిస్తుందన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### – జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా అధికారులు జఠినం చేయడం సరియైన పద్ధతి, సమంజసం కాదని జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రీజినల్ కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం నాగార్జున రెడ్డి, డిపో కార్యదర్శి ముస్తఫా మాట్లాడుతూ ధర్మవరం డిపో నందు సత్యసాయి జిల్లాలోని అన్ని డిపోల కంటే ఓవర్ టైం డ్యూటీల శాతము ఎక్కువగా ఉన్నదని, అందువలన పని భారము పెరిగిపోయినదని పలుమార్లు మెమొరాడం ద్వారా డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించమని చర్చలు జరిపినప్పటికీ పరిష్కారం లేదని తెలిపారు. సమస్య పరిష్కారం పై చొరవ చూపకుండా పై అధికారులు ఏ విధంగా ఆదేశిస్తే అదే విధంగా అమలుపరిచి సమస్యను పరిష్కరించకుండా జటిలం చేయడం పద్ధతి కాదని తెలిపారు. సమస్యను పరిష్కరించిన పక్షంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిఎంకు తెలిపి, రీజినల్ కమిటీ పిలుపుమేరకు మా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, బాబు, తిరుమలేశు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అశాస్త్రీయ విధానాలతో వాల్మీకి బోయలకు అన్యాయం



ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :దేశంలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల విధానంలో ఏ జాతికి లేని అశాస్త్రీయ విధానాన్ని వాల్మీకి బోయల పట్ల అమలు చేస్తూ అన్యాయం చేస్తున్నారని వాల్మీకి, బోయ సంక్షేమం పట్ల ప్రభుత్వాలు సవతి ప్రేమ కనబరుస్తున్నారని సత్యసాయి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశం లోని బడుగు బలహీన వర్గాలు మైనార్టీల సంక్షేమానికి, వారి సమగ్ర అభివృద్ధికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల సౌకర్యం కల్పిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ జాతికి అమలు చేయని రీతిలో ఏజెన్సీ, మైదా న ప్రాంత అని అశాస్త్రీ య నిబంధనలు అమలు చేస్తూ వాల్మీకులకు అందరికీ అందాల్సిన రిజర్వేషన్ల సౌకర్యం కొందరికి మాత్రమే అందేలా చేస్తున్నా రన్నారు. దశాబ్దాలుగా వాల్మీకి బోయలను గిరిజన తెగలలో కలపాలంటూ ఆందోళనలు ఉద్యమాలు చేపడుతున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యం వస్తున్నాయన్నారు. ఎన్నికల సమయంలో కూటమి నాయకులు వాల్మీకి, బోయలు ఎదుర్కొంటున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి, ఎస్టి తెగలలో చేర్పించడానికి తాము కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సత్యపాల్ కమిటీ, కారం శివాజీ కమిటీ నివేదనల ఆధారంగా బోయ వాల్మీకులను గిరిజన తెగల జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని అధికారం పొందాక అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రానున్న వాల్మీకి జయంతి నాటికి అమలు చేయలేని పక్షంలో లక్షలాది మంది తో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## లలిత త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం గుత్తి రోడ్డు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు ఆదివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలను వినియోగించారు.



# టిడిపి కార్యకర్తలను పరామర్శించిన పల్లె



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : వైసిపి ,టీడీపీ ఇరువర్గాలు మధ్య శనివారం రాత్రి ఘర్షణ చోటుచేసుకున్న సంఘటనలో తెలుగుదేశం కార్యకర్తలు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన టీడీపీ కార్యకర్తలను ఆదివారం అనంతపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారిని పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందజేశారు. పుట్టపర్తి మండలం కంబాల పర్తి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు వెంకటరాముడు, నరసింహులు ను ఆసుపత్రిలో కొంతసేపు వారితో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. వారికి అందుతున్న వైద్యం పై డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు యోగక్షేమాలను నిరంతరం తెలుసుకుంటూ వారి యోగ క్షేమాలు చూసుకోవాలని నాయకులకు సూచించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని తంగేడుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్స రంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. అందులో భాగంగా నాటి జ్ఞాపకాలను విద్యార్థులు నెమరు వేసుకున్నారు. అలాగే రోజంతా ఉత్సాహంగా ఒకరినొకరు ఆప్యా యతగా పలకరించుకుంటూ అనుభూ తులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు విశ్రాంత ఎంఈఓ జై చెన్నారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెన్నారెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాధమ్మ, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి జనార్ధన రవికుమార్ రమేష్ మధు కరుణాకర్ రెడ్డి లు పూర్వ విద్యార్థుల ఉద్దేశించి తమ సందేశం ఇచ్చారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రమీల, కౌశిక్, వెంకటరమణ, మురళి, నరసిం హయ్య, అశ్విని, గణపతి, నాగమణి, అశ్విని, వసుంధర, రేవతి, వనజ, దాక్షాయని, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న వర్ధంతి



పరిగి మేజర్ న్యూస్ :శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండల కేంద్రంలోని వడ్డెర ప్రభుత్వ కమ్యూనిటీ భవనంలో ఆదివారం వడ్డే ఓబన్న 176 వర్ధంతి టీడీపీ రాష్ట్ర వడ్డెర సాధికార సమితి సభ్యులు వడ్డే హనుమయ్య చౌడప్ప ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వడ్డే హనుమయ్య మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికంటే ముందే వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటిష్ వారి సేనలపై సమరసింహంలా విరుచుకుపడి 3000 మంది బ్రిటిష్ సైనికులను మట్టు పెట్టారన్నారు సమాజం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఆయన వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శం తమ వంశానికి చెందిన ఓబన్న పోరాట చరిత్రను రచయిత అజీజ్ నవల రూపంలో తెచ్చి ఆయన ఆశయాలను బతికించారని కొనియాడారు.చేయ్యి చెయ్యి కలిపి ఐక్యతను చాటితే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ శ్రీనివాసులు రవి దినేష్ సురేష్ వెంకటరామప్ప లక్ష్మమ్మ రత్నమ్మ జయమ్మ అంజినమ్మ అనూష తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

నల్లమాడ, మేజర్ న్యూస్: విజయవాడ వరద బాధితులను ఆదుకు నేందుకు తాము కూడా ఉన్నామంటూ మండలంలోని పేమనకుంటపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియో జకవర్గ శాసనస భ్యులు పల్లె సింధూర రెడ్డిల ఆధ్వర్యంలోఈ నిత్యవసర వస్తువు లను పంపించడం జరిగింది. వీటిని విజయవాడ వరద బాధితులకు అందజే యనున్నట్లు పెమనకుంటపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం తప్పనిసరి : మాజీ మంత్రి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** జీవితకాలంలో మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం తప్పనిసరిగా చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. పుట్టపర్తి వాసవి నివాస్ లో ఆర్య వైశ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాండ్ అంబాసిడర్ మీటింగ్- 8 ధ్యాన మందిరం లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం తప్పనిసరిగా ప్రతి మనిషి ఆచరించాలని కోరారు. మనిషి జీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు గురవుతూ ప్రశాంతత లేని జీవితాన్ని గడుపుతున్నారని దీనికి పరిష్కార మార్గం ధ్యానమే అని సూచించారు. ప్రతి ఒక్కరూ మంచి శాఖాహార భోజనం తీసుకోవాలని కోరారు . కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అదే విధంగా మానసిక ఒత్తిళ్ల వల్ల సహనం కోల్పోయి ఇతరులపై కోపం ప్రదర్శిస్తూ తమ గుణాన్ని కొల్పోతుంటారు .అలాంటి వారు ధ్యానం తప్పనిసరిగా చేయాలని హితవు పలికారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి నివాస్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందజేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిద్దా నాగేశ్వర్ రావు, కోట సత్యం, హనుమంతరావు బాలకృష్ణ , ప్రవీణ్ చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని పుట్టపర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువా కప్పి మెమెంటో అందజేసి సత్కరించారు.



# కదిరి నుండి శ్రీశైలంకు బస్సు సర్వీస్ నడుపుతాం

**జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్**

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి నుంచి త్వరలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీశైలముకు రాత్రిపూట సర్వీస్ ను తిప్పే ప్రయత్నం చేస్తున్నామని శ్రీ సత్య సాయి జిల్లా ప్రజా రవా ణా అధికారి మధుసూదన్ తెలిపారు. ఆదివారం కదిరి డిపోను జిల్లా ప్రజా రవాణా అధికారి సందర్శించి బస్టాండ్ లో ప్రయాణికులకు ఉన్న వసతి సౌకర్యాలను పరిశీలించా రు. ప్రయాణికులకు తాగునీరు, కుర్చీలు,బల్లలు, ఫ్యాన్లు తదిత ఏర్పాట్లను పరిశీలించారు. అదనపు కుర్చీలను ఏర్పా టు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎంయు నాయకులు ఎన్వి రమణ,హరి మోహన్, బైరిశెట్టి, రామ చంద్ర, సురేంద్ర, కార్గో సూపర్వైజర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. కదిరి డిపో నుండి పుట్టపర్తి, ధర్మవరం డిపోలో రిలీవ్ డ్యూటీ పై పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే వాపసు పంపించాలని కోరారు. యూనియన్ వారి విజ్ఞప్తి మేరకు త్వరలో వారిని కదిరి డిపోకు పంపగలరని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపో మేనేజర్ హరిత,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగ సుబ్బయ్య పాల్గొన్నారు.



# వడ్డే ఓబన్నకు తెలుగుదేశం నాయకుల ఘన నివాళులు

**హిందూపురం మేజర్ న్యూస్:** వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా ఆదివారం తెలుగుదేశం నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు సురేంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, వడ్డెర సంగం అధ్యక్షులు రంగప్ప, ప్రసాద్ 9వ వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల, పట్టణ అధ్యక్షుడు డి ఈ రమేష్ లు స్థానిక మున్సిపల్ పరిధి శ్రీకంఠపురం లోని వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర సమరయోధులలో ఒకరైన వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా వారిని మనం స్మరించుకోవడం మన కర్తవ్యం, జాతీయ భావనలు అంత బలంగా లేకున్న కాలంలో బ్రిటిష్ వారి దౌర్జన్యాలు పెచ్చు మిరితున్న తరుణంలో దేశ స్వతంత్రం కోసం , స్వేచ్ఛ కోసం, రాయలసీమ రైతుల కోసం, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్లోని రెనాడు ప్రాంతంలో ఒక నిప్పురవ్వలాగా పుట్టి మహా ఉద్యమంలో కీలక పాత్రధారి, తొలి తరం స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, వడ్డె కులస్తులు బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్,వెంకటేష్ ,నాగరాజు,దుర్గ నాని, మంజునాథ్, శివ, గోవిందా, గురుశంకర్ ,గంగాధర్, అమర్నాథ్, బాచి ,ప్రెస్ వెంకటేష్, ఆదినారాయణ, ఎన్.బి.కె రాము తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసిన కార్మికులకు జీతాలు చెల్లించాలి..

**నల్లమాడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను జీవో 549 ద్వారానే చెల్లించాలని, ఉమ్మడి జిల్లా మెడికల్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నల్లమాడలోని 30 పడకల ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నే కార్మికులు శ్రీనివాసులు దృష్టికి పలు సమస్యలను వివరించడం జరిగిందన్నారు. ఈ జీవో ద్వారా కేవలం పని గంటలు మాత్రమే చేయాల్సి ఉంటుందని అధిక సమయం ఆసుపత్రిలో పనిచేయకూడదని వివరించారు. ఏఐటీయూసీ ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారానికి సరైన మార్గం అన్నారు. తక్కువ వేతనాలతో ఎక్కువ సమయం పని చేయిస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. గతంలో ఈ ఆస్పత్రిలో పనిచేసిన కార్మికులకు పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యాలు కల్పించకుండా వీరి వేతనాల ద్వారా అధిక మొత్తములో డబ్బులు డ్రా చేసుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. భవిష్య త్తులో వీరికి సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం జరు గుతుందన్నారు. అందులో భాగంగానే సగటు ఉద్యోగికి 26 వేల రూపాయలు తగ్గకుండా జీతం చెల్లించే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు ఆస్పత్రిలో పనిచేసే కార్మికులకు సుమారు 16 వేల రూపాయలు జీతం వస్తుండగా అందులో కేవలం 11800 మాత్రమే చెల్లించి సిబ్బంది కడుపు కొడుతున్నారన్నారు. నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికుల సమస్యలపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, నరసింహులు, శ్యామల, ముత్యా లమ్మ,నరసమ్మ, కార్మికులు ఉన్నారు.



# ప్రశాంతి నిలయంలో వేదపురుష సప్తహ జ్ఞానయజ్ఞం ప్రారంభం..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** దసరా వేడుకలను పురస్కరించుకొని ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞం ప్రారంభమైంది. ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఆరు రోజులపాటు జరిగే వేదపురుష సప్తః జ్ఞాన యజ్ఞాన్ని వేద పండితులు లాంఛనంగా ప్రారంభించారు. 1962లో శ్రీ సత్య సాయి బాబా చేతులమీదుగా ప్రారంభమైన వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞం ప్రతి ఏడాది దసరా పండుగకు ముందు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సత్య సాయి ట్రస్టు ఆధ్వర్యంలో పూర్ణచంద్ర ఆడిటోరియంలో యజ్ఞాన్ని ప్రారంభించారు. పూర్ణచంద్ర ఆడిటోరియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 7 గంటలకు ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరం నుంచి కలశాలలో వేద పురుష సప్తహ జ్ఞాన యజ్ఞాన్ని తిలకించడానికి సత్య సాయి పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యజ్ఞాన్ని తిలకించారు. దసరా మహోత్సవాలను పురస్కరించు కొని ప్రశాంతి నిలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం ప్రారంభమైన యజ్ఞం ఈనెల 12వ తేదీ పూర్ణాహుతితో ముగుస్తుంది.





# చెట్లను నరికివేసే సంస్కృతి నీచమైన చర్య

## - జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తంబాపురం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త రమణారెడ్డి తోటలోని 53 చీని చెట్లను గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి నరికి వేశారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తంబాపురం గ్రామానికి విచ్చేసి రమణారెడ్డిని పరామర్శించి వారి పంటలో నరికివేతకు గురైన చీని చెట్లను పరిశీలించారు. అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ చెట్లను నరికివేసే సంస్కృతి మంచిది కాదని రమణారెడ్డి గత 3 సంవత్సరాల నుండి ఎంతో కష్టంతో చీని చెట్లను సాగు చేస్తున్న క్రమంలో దుండగులు ఇలా నాశనం చేయడం సరికాదని అది ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని ఎవరైతే గుర్తు తెలియని దుండగులు ఉన్నారో వారిని కచ్చితంగా పట్టుకొని చట్టబద్ధంగా శిక్షించే విధంగా అధికారులతో అదేవిధంగా బత్తలపల్లి నూతన ఎస్సై పి.శ్రీనివాసులుతో చర్చించానని తెలియజేసి అదేవిధంగా రమణారెడ్డిని జనసేన పార్టీ నేను ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది

## - మహిళా హోంమంత్రి ఉన్నా మహిళలపై ఆగని అకృత్యాలు - నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన కొనసాగుతోందని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మేయర్ మహమ్మద్ వసీం, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,రహంతుల్లా, హసీనా బేగం లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ఏడేళ్ల పాప ను కిడ్నాప్ చేసి కిరాతకం గా హత్య చేసిన ఘటన ఎంతో బాధాకరమన్నారు. పుంగనూరులో చిన్నారి అదృశ్యం అయిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే చిన్నారి మన మధ్య ఉండేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయన్నారు. రాష్టంలో మహిళా హోంమంత్రి అనిత ఉన్నా వీటిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రతిపక్షంలో తెలుగు మహిళా అధ్యక్షురాలిగా ఉంటూ ఎక్కడ చిన్న సంఘటన జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పై ఎంతో రాద్ధాంతం చేసేవారని ఇప్పుడు ఆమె హోం మంత్రిగా ఉండి మహిళలకు చిన్నారులకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు వేగంగా స్పందించడం లేదని ప్రశ్నించారు.పుంగనూరులో చిన్నారి హత్య,ముచ్చుమర్రి లో మూడు నెలల క్రితం చిన్నారిని హత్య చేస్తే నేటికి శవం కూడా దొరకకపోవడం,మహిళా హాస్టల్ బాత్ రూమ్ లలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసారంటూ 300 మంది విద్యార్థులు రోడ్ పైకి వచ్చి ఆందోళనలు చేయడం,హోంమంత్రి స్వంత నియోజకవర్గంలోనే యువతిపై ఆకృత్యానికి పాల్పడటం,పక్క నియోజకవర్గంలో యువతి హత్య జరగడం వంటి వరుస ఘటనలు జరుగుతున్నా మహిళా హోంమంత్రి ఉన్నా వీటిపై పట్టించుకోక పోవడం దురదృష్టకరమన్నారు .పుంగనూరులో చిన్నారి అస్పియ కుటుంబాన్ని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలు పరామర్శించేందుకు వెళ్తే ఊరంతా తరలివచ్చి సంఘీభావంగా నిలవడంతో,దానిని చూసి మంత్రులు వెళ్తున్నారని వారం రోజుల నుంచి ఎందుకు మంత్రులు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. మైనార్టీ మంత్రులు సంఘటన జరిగిన పక్క నియోజకవర్గంలోనే ఎమ్మెల్యే షాజహాన్ భాష,మైనార్టీ నాయకులు ఉన్నా బాధిత కుటుంబాన్నీ పరామర్శించక పోవడం బాధాకరమన్నారు.వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని,మహిళా రక్షణ కోసం దిశా చట్టం,దిశా పోలీస్ స్టేషన్‌లు తీసుకువచ్చి అండగా నిలిచారన్నారు. రాష్టంలో అరాచక పాలన జరుగుతుంటే 40 ఏళ్ళు అనుభవం ఉన్న నేతగా చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి వాటిపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి 9 వ తేదీన పుంగనూరు కు వస్తున్నాడని తెలిసి ప్రభుత్వం, హోం మంత్రి పరుగులు తీస్తున్నారని ఆయన విమర్శించారు.అదే విధంగా తిరుపతి లోనే పవన్ కళ్యాణ్ 3 రోజులు ఉన్నా పుంగనూరు వెళ్లి చిన్నారి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించ లేదన్నారు. రాష్టంలో అభివృద్ధి ,సంక్షేమం వదలి ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా వాటి నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్టంలో ప్రజలు అన్ని చూస్తున్నారని,ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నేతలు తమ వైఖరి మార్చుకోవాలని ఆయన సూచించారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజల కోసమే పనిచేస్తుంటే కూటమి ప్రభుత్వంలోని నేతలు ప్రజా సమస్యలను పూర్తిగా వదిలేశారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం లోని నేతలు స్పందించి రాష్ట్రంలో ఏ విధమైన ఆకృత్యాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని అనంతపురం మేయర్ వసీం డిమాండ్ చేశారు



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి, రామగిరి



# విజయవాడ వరద బాధితులకు 71 టన్నుల బియ్యం తరలింపు

## - మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం పుట్టపర్తి నియోజకవర్గం నుంచి 71 టన్నుల బియ్యం సేకరించి పంపుతున్నట్టు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పుట్టపర్తి లో మాట్లాడుతూ నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం నుంచి 16 టన్నులు, కొత్తచెరువు నుంచి 10, నల్లమడ నుంచి 38, పుట్టపర్తి అర్బన్ , రూరల్ నుంచి పది టన్నుల బియ్యంను ఆరు లారీల ద్వారా విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి పంపుతున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రజల నుంచి సేకరించిన 65.60 లక్ష రూపాయలు నగదును పంపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో బియ్యం, నగదు సేకరించి ఇచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు

**మార్చి 2025 వరకు ఇసుక పంపిణిపై ప్రణాళికలు సిద్ధం చేశాం**

- **ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలింపు, ఇసుక నిల్వ చేసినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలి**
- **పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**
- **ఎన్ ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తాం**
- **జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురము మేజర్ న్యూస్ :** జిల్లాలో పకడ్బం దీగా ఉచిత ఇసుక విధానం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఇసుక విధానం అమలుపై జిల్లా ఎస్పీ పి.జగ దీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ లు వర్షాకాలం వల్ల పనిచేసేందుకు వీలు ఉండేది కాదని, అక్టోబర్ 15వ తేదీ తర్వాత జిల్లాలో ఉన్న 5 ఇసుక రీచ్ లు మాన్యు వల్ ఆపరేషన్ లో ఉంటాయన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్ల ఇది మొదలవుతుందన్నారు. అక్టోబర్ 15వ తేదీ తర్వాత ఇసుక రీచ్ లు ఆపరేట్ చేస్తామన్నారు. దీంతోపాటు ఎవరికైనా పట్టా భూమిలో ఇసుక రీచ్ లు ఉంటే ఇసుకను డికాస్ట్ చేసి ఉపయోగించు కోవచ్చని, వినియోగదారులకు ఇవ్వాలనుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని వాడుకలోకి తీసుకొ స్తామన్నారు. జిల్లాలో అవసరమున్న ఇసుకను బట్టి రాబోయే మార్చి 2025 వరకు ఇసుక పంపిణిపై ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రవాణాచార్జిల ధర ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా ఉందని, అందరి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని రాష్ట్రం మొత్తం ఒక యూనిఫామ్ రేట్లను ఇవ్వడం జరిగిందని, ఇందుకు సెప్టెంబర్ 14న జీవో 52 ఇవ్వడం జరిగిందన్నారు. రవాణాదారులు ఎక్కువ ధర అడిగితే వినియోగ దారులు మోసపోకుండా ఉండేందుకు ఈ పద్ధతిని పెట్టడం జరిగిందన్నారు. రవాణా చార్జీలకు సంబంధించి 0-10 కిలోమీటర్లకు ట్రాక్టర్ కు (4.5 మెట్రిక్ టన్నులు) 13.5 రూపాయలు, 6 టైర్ కు (10 మెట్రిక్ టన్నులు) 10.7 రూపాయలు, 10/12 టైర్ వాహనాలు (18/20 మెట్రిక్ టన్నులు) 9.4 రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే 10-20 కిలోమీటర్లకు ట్రాక్టర్ కు (4.5 మెట్రిక్ టన్నులు) 12.8 రూపాయలు, 6 టైర్ కు (10 మెట్రిక్ టన్నులు) 10.2 రూపాయలు, 10/12 టైర్ వాహనాలు (18/20 మెట్రిక్ టన్నులు) 8.9 రూపాయలు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఇసుక బుకింగ్ కు సంబంధించి ఏపీ శాండ్ మేనేజ్మెంట్ సిస్టంని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిం చడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ లో https://sand.ap.gov.in/. ఇసుక కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇది హైబ్రిడ్ సిస్టం అని, వచ్చేవారానికి ఓపెన్ చేయడం జరుగుతుందని, వారానికి ఒకసారి బుక్ చేసుకోవచ్చని, టికెట్ బుకింగ్ తత్కాల్ సిస్టం లాగా ఇది ఉంటుందన్నారు. ఇసుక బుక్ చేయడంతో పాటు ఏ రోజు డెలివరీ కావాలి, సొంత వాహనంలో ఇసుక తీసుకెళ్తారా, లేదా నా దగ్గర వాహనం లేదు ప్రభుత్వం వారే డెలివరీ చేయాలని కూడా అడగవచ్చన్నారు. ప్రభుత్వం తరఫునుంచి నాణ్యతను బట్టి వాహనం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 200 పైబడి వాహనాలు ఎంపానల్మెంట్ కావడం జరిగిందని, ఒక జిల్లాలో ట్రాన్స్పోర్ట్ వాహనం రిజిస్టర్ చేసుకుంటే మరో రెండు జిల్లాలకు కూడా ఆపరేట్ చేయొచ్చన్నారు. సొంత వాహనం ఉంటే టైం స్లాట్ ఇవ్వడం జరుగుతుందని, ఆ సమయానికి లొకేషన్ కి వెళ్తే ఇసుక రీచ్ నుంచి ఇసుకను తీసుకొని వెళ్లవచ్చన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలైన నిల్వ, బ్లాక్ మార్కెటింగ్, రీసైకిల్ చేయడం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా, ఇసుక తవ్వకాలు చేస్తున్నా, ఇసుక నిల్వచేసినా తమకు సమాచారం తెలియజేయాలన్నారు. జిల్లా గ్రీవెన్స్ రీడ్రసెల్ ఆఫీసర్ మైన్స్ అండ్ జియాలజీ డిడిని నియామకం చేయడం జరిగిందని, శాండ్ నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ ని నియామకం చేశామన్నారు. జిల్లాలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల నుంచి టీంని ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. వివరాలు అందించేందుకు, సులభతరం చేయడం కోసం హెల్ప్ డెస్క్ పని చేస్తుందని, అందులో అన్ని రకాల సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. రాష్ట్రస్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉందని, వారు కూడా ఐవీఆర్ఎస్ కాల్స్ సిస్టంతో ఇసుక పంపిణీ ఎలా జరుగుతోంది, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయి, వినియోగదారుల సంతృప్తి స్థాయి తెలుసుకోవడం, ఫీడ్ బ్యాక్ తీసుకొని మాకు తెలియజేస్తున్నారని, వినియోగదారులు ఫోన్ వచ్చినప్పుడు స్పందించి వివరాలు తెలియజేస్తే ఇసుక విధానం మరింత బాగా అమలు చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో అక్టోబర్ 15వ తర్వాత 16వ తేదీకి ఇసుక పంపిణీ మొదలుపెడుతున్నామని, 3,750 మెట్రిక్ టన్నుల ఇసుక రోజుకు సరఫరా చేయగలిగే ప్రణాళిక ఏర్పాటు చేశామన్నారు. ఆన్లైన్ సిస్టంపై వినియోగదారులు అవగాహన పెంచుకోవాలన్నారు. రీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే స్టాక్ యార్డుల వద్ద వే బ్రిడ్జి పెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనం ఎక్కడికి వెళ్తుంది అనేది తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భవనాలు, ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను కేటాయించడం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బిజిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్హెచ్ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇసుక డెలివరీ అడ్రస్ పై మానిటర్ చేస్తామన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో జుంజురాంపల్లి ఇసుక రీచ్ ఈరోజుకి క్లోజ్ అవుతుందని, రేపటి నుంచి కనేకల్ మండలంలోని రచ్చుమర్రి స్టాక్ పాయింట్ మొదలవుతుందన్నారు. జిల్లాలో యల్లనూరు మండలంలోని చిలుమకూర్ ఇసుక రీచ్ మొదట ప్రారంభించడం జరుగుతుందన్నారు.

యల్లనూరు మండలంలోని చిలుమకూర్ ఇసుక రీచ్, గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు ఇసుక రీచ్, కంబదూరు మండలంలోని కర్తనపర్తి ఇసుక రీచ్, బ్రహ్మసముద్రం మండలంలోని అజయదొడ్డి ఇసుక రీచ్, కనేకల్ మండలంలోని రచ్చుమర్రి ఇసుక రీచ్ లలో 2,02,716 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఏవైనా ఫిర్యాదులకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 1800-425-6039 మరియు మైన్స్ డిడికి చెందిన 08554-298380 అనే నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు. ప్రభుత్వ పనులకు సంబంధించి ఇసుక కేటాయించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏజి ఆదినారాయణ, తాడిపత్రి ఎడి ఓబుల్ రెడ్డి, రాయల్టీ ఇన్స్పెక్టర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ పై అవగాహన కార్యక్రమం



**అనంతపురం,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా అనంతపురం గిరిజనల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 పిఎం ఇంటర్న్ షిప్ పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటిం చారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 3 నుండి 13 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం మండల కేంద్రం గిరిజనుల గురుకుల పాఠశాల నుండి 8 మంది విద్యార్థులను ఈకార్య క్రమంనకు ఎంపికయ్యారు. సంజన, శ్వేత, సరయు, తనుశ్రీ, వైష్ణవి, సాయి చరిత, జయమ్మ సమగ్ర శిక్షణ స్కిల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం కె. పార్వతి ,విసి కార్తీక్,వీసి శీను ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయురాలు క్రాంతి కుమారి రిటైల్ క్యాషియర్ వంటి సబ్జెక్టును విద్యార్థులకు వివరించి తగు సూచనలు అందించారు. రాబోయే 5 సంవత్సరాలలో దేశంలోని స్టాక్ 500 కంపెనీలతో కోటి మంది యువతకు ఇంటర్షిప్ అవకాశాలు కల్పించడమే ఈ స్కిల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు.





## సామాజిక స్ఫూర్తి కి నిలువెత్తు రూపం రూరల్ సీఐ రాజకుమార్.

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్, పెనుగొండ రహదారిపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు, బాట సారులకు రోడ్డు నరకప్రాయంగా మారిందని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రోడ్డుపై ఉన్న గుంతలలో వర్షపు నీరు చేరడంతో ఎక్కువగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ సీఐ రాజకుమార్ వెంటనే స్పందించి పట్టణంలోని కాంట్రాక్టర్లతో కలిసి ఆదివారం ట్రాక్టర్ల ద్వారా జల్లి రాళ్లు, సిమెంట్ ను తెప్పించి గుంతలు పడిన చోట జెల్లీ సిమెంట్ మిశ్రమాన్ని కలిపి గుంతలకు మరమ్మత్తులు దగ్గరుండి ఆయన నిర్వహించారు. రోడ్డు మరమ్మత్తు లు చేయించిన సీఐ రాజకుమార్ కు వాహనదారులు, స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేస్తున్న సామాజిక స్ఫూర్తి కి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజకుమార్ , కాంట్రాక్టర్లు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణం లోని స్థానిక ఎంజీఎం ఉన్నత పాఠశాల నందు ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ పరీక్ష పోటీలలో అసోసియేషన్ కరాటే విద్యార్థులు 35 మంది పాల్గొని ఎల్లో,ఆరంజ్, గ్రీన్,బ్లూ,పర్పుల్, బ్రౌన్ బెల్ట్ లను సాధించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గ్రాండ్ మాస్టర్ ఏ.రామచంద్ర , సీనియర్ శిక్షకులు మహేంద్ర , శివకుమార్ , ప్రజ్వల్ , వేణు , హర్షవర్ధన్ , తేజ, వన్నూరుస్వామి తదితరులు పాల్గొని కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేసి అభినందనలు తెలిపారు.



# చేతి వృత్తిదారుల సమస్యలపై ఆందోళనలు జయప్రదం చేయండి

## – చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజినేయులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** చేతివృత్తిదారులు ఎదుర్కోంటున్న సమస్యలపై చేపట్టనున్న ఆందోళనలను జయప్రదం చేయాలని సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజినేయులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య,ఏపీ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట ్లపోతులయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్డీఏ ఇండియా కూటమి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ,కేంద్రంలో బిజెపి నాయకత్వంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి తరపున ప్రధాన నరేంద్ర మోడీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. కృను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేందుకు సిపిఐ వామపక్ష పార్టీలు లౌకిక పార్టీలతో కలిసి భవిష్యత్తులో జరుగుతున్న ఐక్య ఉద్యమాలకు సమాఖ్య సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని




తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 50సంవత్సరాలు నిండిన అర్హులైన చేతివృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ కార్పొరేషన్లను పునరుద్ధరించి వాటి ద్వారా ఆయా వర్గాల ప్రజలకు రూ. 2లక్షలు సొంత పూచికత్తుపై సబ్సిడి రుణాలు అందించాలని ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో కార్పొరేషన్ల ఎదుట ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు అందచేయన్నుట్లు తెలిపారు. డబ్బున్న వారికే కాకుండా కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి 10 శాతం బ్రాందీ షాపులు ఇవ్వాలని ఈనెల 7,8 తేదీలల్లో అన్ని కలెక్టర్ కార్యాలయాల్లో గీత కార్మికులతో కలసి వినతిపత్రాలు అందచేయనున్నట్లు, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలోచేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివి హరికృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు సి నాగప్ప ,సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు పాల్గొన్నారు.

# ఆటోయూనియన్ జిల్లా నూతన కమిటి ఎన్నిక





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఏఐటీయూసీ అనుబంధ అనంతపురము జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ నూతన కమిటిని ఈనెల 04న జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షులుగా సి.రాజు, ప్రధాన కార్యదర్శిగా ఏ.మల్లికార్జున, ఉప ప్రధాన కార్యదర్శిగా కృష్ణా నాయక్, ట్రెజరర్‌గా గుంటూరు సురేష్‌బాబు, ఉపాధ్యక్షులుగా నాగరాజు, బి నాగరాజు,గోవిందు, సహాయ కార్యదర్శులుగా నాగేంద్ర ,దుర్గాప్రసాద్, రమేష్‌తో పాటు 29 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ అనంతపురము జిల్లాలో ఆటోడ్రైవర్లకు ఏ కష్టం, సమస్య వచ్చినా తొలుత స్పందించేంది, అండగా నిలిచేది ఏఐటీయూసీ ఆటోడ్రైవర్స్ యూనియన్ మాత్రమేనన్నారు. భవిష్యత్తులో కూడా ఆటోడ్రైవర్లకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని తెలిపారు. రాపిడ్ ఆటోలు నియంత్రణ కోసం పోరాటం సాగిస్తామని, సంక్షేమ బోర్డు సాధన కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించుకునేలా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# పేదలందరికీ సంక్షేమ ఫలాలు..

## – మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అంది స్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మస్తాన్ స్కూల్ కరస్పాండెంట్ కట్టుబడి మస్తాన్ వలీ గృహప్రవేశానికి ఆది వారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరైన సంద ర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పటికే 100 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వ హించిందని తెలి పారు. ప్రభుత్వంపై ప్రజల్లో మంచి ఆద రణ లభిస్తుందని తెలిపారు. ఈ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందించే కార్యక్రమా న్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. అదేవి ధంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా అమలు చేసే కార్యక్రమం త్వరలో చేపట్టనున్నట్లు వెల్ల డించారు. రైతులకు ప్రతి ఏటా రూ. 20 వేలు పంట పెట్టుబడి సాయం అందించే కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అతి త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలి పారు. ఇది ప్రజా ప్రభుత్వమని పేదల అభ్యున్నతికి పాటు పడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి,విజ్ఞాన్ సంస్థల అధినేత ఫక్రుద్దీన్, టీడీపీ నాయకులు నిజాంఖాన్, మీ సేవ సుధాకర్, శివారెడ్డి , బోరు రమణ, సాదిక్, తుమ్మల మహబూబ్ బాషా,వశిష్ఠ స్కూల్ శివ శంకర్ రెడ్డి, రొద్దం శ్రీనివాస్ ,గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి ,జౌళిబాబా, శ్రీనివాస్ నాయక్ , ఓబుల్ రెడ్డి , అంజినప్ప, పుట్టపర్తి ఎమ్మెల్యే పీఏ ముద్దుపాటి లక్ష్మీ నారాయణ , మాజీ మంత్రి పీ ఆర్వో సంతోష్ రెడ్డి, టీడీపీ,జన సేన బిజెపి కార్యకర్తలు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

## – నూతన మసీదును ప్రారంభించిన ఉమర్ ముక్తార్

పామిడి. మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జడ్పి మాజీ చైర్మన్ చమన్ సాబ్ కుమారుడు ఉమర్ ముక్తార్. పేర్కొన్నారు. మండలంలోని ఓబుళాపురం గ్రామంలో నూతన మసీదుని ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ ప్రతి ఒక్క ముస్లిం మసీదుల్లో నమాజులు చేయడం వల్ల ప్రశాంతత, ఆయురారోగ్యం, సుఖ సంతోషాలు కలుగుతుందన్నారు. మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. సేవా మార్గములో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, ఓబులాపురం, కొండాపురం, పామిడి పట్టణ ముస్లిం మైనారిటీలు తదితరులు పాల్గొన్నారు.



# దండోరా జెండాను గ్రామాలలో ఎగురవేయాలి

## – ఎంఈఎఫ్ నాయకులు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎన్జీవో హెూం నందు ఆదివారం జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించ గా, జాతీయ నాయకులు ఆనంద్ హాజరయ్యారు. వర్గీకరణ పై జరుగు తున్న కుట్రాలను ఏ విధంగా తిప్పి కొట్టాలన్న అంశంపై సమావేశంలో చర్చించారు. ముఖ్యమంత్రి పై అపార నమ్మకం ఉందని, త్వరలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాదిగల ఆత్మగౌరవానికి ప్రత్యేకగా కాలనీలలో జెండాలను ఎగురువేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయ కులు శ్రీనివాసులు, చిన్నప్పయ్య, నాగప్ప, వేమనారాయణ, కిష్టప్ప, రామకృష్ణ, పుల్లన్న, ఆదినారాయణ, విశ్వనాథ్, నాగరాజు, నరసింహులు, గంగాద్రి, గంగరాజు, తిరుపాలు, సూరి, రాజు, భార్గవ్, మురళి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు



# మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణే మార్గం




పరిగి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డ్ ఆధ్వర్యంలో మానవాళి మనుగడ, వన్యప్రాణులు రక్షణకు పర్యావరణాన్ని పరిరక్షించడ మే మార్గము అంశంపై అవగాహన కార్యక్రమం ఆదివారం జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ కార్యదర్శి కృష్ణమూర్తి, రీజనల్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ చెన్నకేశవులు నాయక్, పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి, బయాలజీ ఉపాధ్యాయులు రామలింగయ్య పాల్గొన్నారు. భూగ్రహం పైన పర్యావరణం, జీవావరణం పరిరక్షణకు అందరూ పాటుపడాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ప్లాస్టిక్ నిషేధించడం వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం వంటి నినాదాలతో జడ్పిహెచ్ఎస్ బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు రామలింగయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించిన అక్షరమాల శ్రీనివాసులుకు ఘనంగా సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్:– పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆధునీకరణ పనుల్లో భాగంగా పలువురు దాతల సహాయ సహకారాలతో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్లోరింగ్ ప్రెస్ క్లబ్ క్యాంటీన్ లేబర్ పనులకు సంబంధించిన పనులను దాదాపు లక్ష రూపా యలు వెచ్చించి మొత్తం పనులను పూర్తి చేయించారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించాలని సత్యం కోచింగ్ సెంటర్ దంపతులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌరవ అధ్యక్షులు రాంప్రసాద్,ప్రకాష్ ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసులు దంపతులు జర్నలిస్టులు కలిసి తబీబా అనే మొక్కను నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దిన నిత్యం సమాజం కోసం పోరాడే జర్నలిస్టు సమాజంలో ఆదర్శంగా నిలిచే గొప్ప వ్యక్తిగా మేము గౌరవిస్తామని ప్రెస్ క్లబ్ అందరికీ ఉపయోగపడుతుంది కాబట్టి వ్యక్తిగతంగా తమ వంతు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

పామిడి. మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గజరాంపల్లి గ్రామ సమీపాన 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికుల సమాచారం మేరకు మండలంలోని రామరాజుపల్లి గ్రామానికి చెందిన సురేష్ బాబు, నారాయణరెడ్డి ద్విచక్ర వాహనంలో పామిడికి బయలుదేరారు. గజరాంపల్లి వద్దకు రాగానే కుక్క అడ్డం రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాబడ్డారు. ఈ సంఘటనలో ఇరువురు తీవ్ర గాయాలకు గురవడంతో స్థానికులు 108 వాహనంలో పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వడియరాజుల ఉద్యోగుల సమావేశం

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్ఎం జెఎల్ డిగ్రీ కళాశాల నందు వడియ రాజుల ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. మొద టగా వడ్డే ఓబన్న వర్ధం తిని ఘనంగా జరిపి నివాళులర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు చల్లా పిచ్చయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుంచపు శ్రీనివాసులు , రాష్ట్ర నాయకులు చంద్ర శేఖర్, కుప్ప య్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా నూతన కమిటీ, కదిరి డివిజన్ నూతన కమిటీ లను ఎంపిక చేశారు. అధ్యక్షుడు జే వి రమణ , ప్రధాన కార్య దర్శి మల్లెల వెంకటే శ్వర్లు, కోశాధికారిగా కృష్ణయ్య ,గౌర వాధ్యక్షులు జరిపిటి అశ్వర్థ ,గౌరవ సలహా దారులుగా దేరంగుల నారాయణ, ఉపాధ్య క్షులుగా మంక మూతక చంద్రశేఖర్, చల్ల గంగాధర్ ఎన్ను కొన్నారు. అలాగే కదిరి డివిజన్ కమిటీ అధ్యక్షులుగా వల్లెపు మురళి, ప్రధాన కార్యదర్శిగా విడగొట్టు సోమశేఖర్, కోశా ధికారిగా వల్లెపు ముని స్వామి,




గౌరవాధ్య క్షులుగా దేరంగుల శ్రీరాములు, గౌర సల హాదారులుగా కుంచెపు ఆదినా రాయణ , దండగల రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఎర్ల రామాంజనేయులు దేరంగుల లక్ష్మి నారాయణ సాతర్ల రమణ ,ఈడగొట్టు వీరనారాయణ ,వర్కింగ్ ప్రెసిడెం ట్ గా తమ్ముతక గోపాల్ లను ఎంపిక చేయ డం జరిగింది. ప్రభుత్వ పరంగా వడ్డెర్లకు ఆర్థికంగా వెనుకబాటు చెందిన వారికి సహా య సహకారాలు అందించాలని , విద్యాపరం గా ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని విన్నవి స్తామన్నారు.వడ్డెరలంతా ఐక్యంగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీ యంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో శ్రీనివా సులు, పిచ్చయ్య, చంద్రశేఖర్, కుప్పయ్య, త్రిమూర్తి, వేణుగోపాల్, నాగేంద్ర, ఆది, రమేష్, మల్లికార్జున, రాజగో పాల్, రమణ , కృష్ణ మూర్తి, వేమనార్ధలు, ఉత్తప్ప ,సుధాకర్ దాదాపు 80 మంది వడ్డెర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## లలితా దేవి అలంకరణలో
# దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి

హిందూపురం మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా లేపాక్షి మండల కేంద్రంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాలుగో రోజు లలితా దేవి అలంకారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు దుర్గాదేవికి వివిధ పరిమళ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ గావించి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నలుమూలల నుండి విచ్చేసిన భక్తాదులు లలితా దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మను దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రుల య్యారు. అనంతరం చైర్మన్ రమా నందన్ ఆలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన



అన్నసంతర్పణ స్వీకరించి దేవి దర్శనార్థం వచ్చిన భక్తాదులు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా అమ్మవారి పూజా కర్త బెంగళూరు నివాసి అయిన శైలజ వెంకటేష్, నితిన్ కుమార్ లు సహకరించారు. వారి కుటుంబ సభ్యులకు దేవ దాయ శాఖ తరపున సదరు ఆలయపు కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి కృతజ్ఞతలు తెలియజేసినారు. శరన్నవరాత్రులను తిలకించడానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించి ,అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పులకించే ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ను భక్తాదులు గ్రామ పెద్దలు ప్రశంసించారు.

## మండలంలో జోరుగా
# బిజెపి సభ్యత్వ నమోదు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం, కుల మతాలకతీతంగా అన్ని వర్గాలకు పార్టీలో భాగస్వామ్యం కల్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని బిజెపి మండల అధ్యక్షులు సోమల ప్రకాష్ తెలిపారు. ఆదివారం స్థానిక మెయిన్ రోడ్డు, గేటు కొట్టాలా, పలు గ్రామా లలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపు లేటి వెంకటేష్, నాగ భూషణ, అనీఫ్, దేవుడు నాయక్, చంద్రశేఖర్ తది తరులు పాల్గొన్నారు.



## అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో
# అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం సుభాష్ రోడ్డు శ్రీకృష్ణదేవరాయ భవన్ అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో దేవి శరన్న వరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి, అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. తనకు అమ్మవారికృప లభించే విధంగా ప్రత్యేక పూజలకు ఆహ్వానించిన బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గోల్డ్ భాషా, పాలకవర్గ సభ్యులు రోళ్ల భాస్కర్, మాగిశెట్టి చంద్రశేఖర్, కృష్ణ కుమార్, బావిగడ్డి రమణయ్య, రమేష్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# దామవాండ్లపల్లిలో వన్యప్రాణి వారోత్సవాలు




నల్లచెరువు, మేజర్ న్యూస్: వన్యప్రాణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి మండలంలోని దామావాండ్లపల్లి గ్రామంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు జె.సి.వెంకటేశులు, ఆర్. హరిప్రసాద్, జి.అనిల్ కుమార్, వి.నాగరాజులు మాట్లాడుతూ ప్రపం చంలో మనుషులతో సమానంగా ప్రాణం ఉన్న ప్రతి జీవికి జీవించే హక్కు ఉన్నదని, అటువంటి వన్యప్రాణులను కాపా డే బాధ్యత మనందరి మీద ఉన్నదని, అలాగే జంతువులను వేటా డటం చట్టరీత్యా నేరమని, అటువంటి వారి పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వన్య ప్రాణులను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల దాడులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు జిల్లాలో పలు కార్యక్రమాలు, ఎన్ఫోర్స్ మెంటు వర్క్ చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు, మట్కా, అక్రమ మద్యం, ఇసుక, గంజాయి, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై కేసులు నమోదు చేశారు. అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు స్థానిక తిలక్ రోడ్డులోని ఓ దుకాణంపై దాడులు నిర్వహించి సుమారు రూ 70 వేల విలువ చేసే అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులు సీజ్ చేశారు. గుత్తి పోలీసులు ముగ్గురు మట్కాబీటర్లను అరెస్టు చేసి రూ.27,100/- నగదు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ ను ఆయా పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ చేపట్టారు. పాత పంథాను వదిలి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా చర్యలు చేపట్టి ఫైన్స్ వేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారన్నారు.

# వ్యక్తికి దేహశుద్ధి..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని విద్యుత్ నగర్ సర్కిల్ లో ఉన్న ముత్యాల రెడ్డి హెూటల్ లో పనిచేసే వెంకటేష్ అనే వ్యక్తికి దేహశుద్ధి చేశారు. ఆదివారం రాత్రి విద్యుత్ నగర్ సర్కిల్ లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నేపథ్యంలో అతనిని స్థానికులు దేహశుద్ధి చేశారు. దీంతో అతను అపస్మానిక స్థితిలో పడిపోవ్వడంతో గమనించిన స్థానికులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.